గౌరవనీయ న్యాయమూర్తి ఎ.రామలింగేశ్వర రావు

-

సివిల్ రివిజన్ పిటిషన్ సంఖ్య.28/2015

ఉత్తర్వు:

ప్రాజ్ఞులైన పిటిషనరు తరపు న్యాయవాది మరియు ప్రతివాది తరపు న్యాయవాది వాదనలు వినినాము.

2. XVI అదనపు జిల్లా జడ్జి, మల్కాజగిరి, రంగారెడ్డి జిల్లా, నందలి ఒ.ఎస్.నెంబరు. 699/2010లో ప్రతివాది, ప్రస్తుత పిటిషనరు (క్లుప్తముగా, విచారణ కోర్టు). ఇందలి ప్రతివాదులు, వాదులుగా రంగారెడ్డి జిల్లా, కీసర మండలం, నగరం గ్రామంలో ఉన్న సర్వే నెంబరు.184లోని ఎకరం.1-25 గుంటల మేర ఆస్తి యొక్క స్వాధీనం తిరిగి పొందుటకు మరియు హక్కు ప్రకటన కొరకు పై దావాను దాఖలు చేసెను. ప్రస్తుత పిటిషనరు, దావాలో ప్రతివాదిగా, సిపిసి. సెక్షన్151తో చదువబడు ఆర్డర్ VII రూల్ 11 (డి) కింద వాద పత్రమును తిరస్కరించుటకు కోరుతూ ఐ.నెం. 1320/2010 దాఖలు చేసెను. విచారణ కోర్టు తేది.28-10-2014 నాటి తన ఉత్తర్వు ద్వారా అది కొట్టివేయబడగా, దానిని సవాలు చేస్తూ ప్రస్తుత సివిల్ రివిజన్ పిటిషను దాఖలైనది.

3. ప్రతివాదులు 1 మరియు 2 ల యొక్క తండ్రి నుండి, మరియు ప్రతివాదులు 3 మరియు 7 ల భర్త నుండి, 1981వ సంవత్సరంలో తాను దావా ఆస్తిని కొన్నట్లుగా పిటిషనరు యొక్క వ్యాజ్యము. వారు క్రయ దస్తావేజును 17-06-1983న అమలు చేసినప్పటికీ దర్యాప్తు తరువాత, ఇనాము ట్రిబ్యూనల్-కం-రెవెన్యూ డివిజన్ అధికారి, భూమి శిస్తును 60 రెట్లు చెల్లించిన మీదట, దావా ఆస్తికి

సంబంధించి శాశ్వత జిరాయితీ హక్కు ధృవ పత్రమును పిటిషనరు తరపున అనుమతించెను, మరియు పిటిషనరు పేర్కొన్న మొత్తము సొమ్మును డిపాజిట్ చేసెను. రెవెన్యూ రికార్డులలో పిటిషనరు పేరున మార్చబడినది. ఈ ఉత్తర్వుపై రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ వద్దకు అప్పీలు తీసుకుని వెళ్లినారు మరియు అది కొట్టివేయబడినది. జాయింట్ కలెక్టర్ ఉత్తర్వు డబ్ల్యు.పి.నెం.23280/2008లో సవాలు చేయబడినది మరియు అట్టి రిట్ పిటిషన్ కొట్టివేయబడగా, దానిని అప్పీలుగా అనగా రిట్ అప్పీలు నెంబరు.80/2009 తీసుకుపోగా, అది కూడా కొట్టివేయబడినది ప్రతివాదులు పిటిషనరు స్వాధీనములో జోక్యం చేసుకొనుచుండగా, రంగారెడ్డి జిల్లా, మేడ్చల్, జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో, ఆయన, ఒ.ఎస్.నెంబరు.198/2000 దాఖలు చేసెను. మరియు అది కూడా కొట్టివేయబడినది

కానీ, జాప్యముతోపాటు ప్రతివాదులు అప్పీలు వేయుటకు ప్రయత్నించగా, మరియు జాప్య క్షమాపణను కోరుతూ దరఖాస్తువేయగా అది కొట్టివేయబడగా, వారు సి.ఆర్.పి.నెంబరు.2554/2010 వేసినారు, దానినే 21-07-2010న కొట్టి వేయబడినది.తన పక్షములో, శాశ్వత జిరాయితో హక్కు ధృవ పత్రంను మంజూరు చేయుచూ గత చర్యలు ఆధారంగా ప్రస్తుత దావా వేయబడినందువలన, దావా కొట్టివేయబడాలని, పిటిషనరు పేర్కొనెను.

4. మరో ప్రక్క, ప్రతివాదులు ఎన్నాడూ అమ్మకపు ఒప్పంద పత్రం అమలు చేయలేదనియు, అమ్మకపు ఒప్పంద పత్రము మోసపూరితంగా తీసుకొనబడిదనియు, ప్రతి వాదుల ప్రాజ్ఞులు న్యాయవాది వాదించినారు. అటువంటి మోసపూరిత క్రయ వ్యవహారం ఆధారంగా శాశ్వత జిరాయితీ హక్కు ధ్రువపత్రము పొంద బడిందనియు మరియు,1955 ఆంధ్ర ప్రదేశ్ (తెలంగాణా ప్రాంతం) ఇనాము నిషేధ చట్టం క్రింద నియమితులైన అధికారులచే పరిష్కరింపబడ జాలదని, ప్రతివాదులు ప్రస్తుత

దావాను వేసినారు.

5. ఈ కోర్టు సమక్షంలో, ఇరు ప్రక్కల ప్రాజ్ఞులు న్యాయవాదులు అనేక తీర్పులపై ఆధార పడినారు.ఈ కోర్టు విచారణ కోర్టు జారీ చేసిన ఉత్తర్వును పరిశీలించినది. మరియు అది ఈ క్రింది విధంగా చదువబడును;

> "5.తాము శాశ్వత జిరాయితీ హక్కులు పొందియున్నారని, పిటిషనరు ప్రతి పాదించుచున్నారు, కానీ వారు మోసపూరితంగా వాటిని పొందినారని మరియు వారి కుటుంబ సభ్యుల వేలిముద్రలు అబద్ధంగా కల్పించబడినవి, వాదుల యొక్క ప్రతిపాదన.
> రెవెన్యూ అధికారుల నుండి, శాశ్వత జిరాయితీ హక్కును మోసపూరితంగా పొందినట్లు వాదుల యొక్క అసలు వాదన.
> ఈ విధంగా ఉన్నప్పుడు దానిని నిరూపించు భాద్యత నిస్సందేహంగా వాదులపై ఉండును.
>
> 6. ప్రస్తుతం, ఇవన్నీ విచారణాంశములు విచారణ సమయంలో వీటిని పరిశీలించవల్సియుండును కనుక ఈ దశలో ప్రతివాదులు వాద పత్రము తిరస్కరణకు కోరరాదు.
> ప్రతివాదుల కధనం నిజమని భావించినప్పటికీ వాదుల వ్యాజ్యమును తప్పని నిరూపించుటకు వారు స్వేచ్చతో ఉన్నారు.వారు 1981లో భూమిని కొన్నట్లుగా ప్రతిపాదించుచునప్పుడు. వారు ప్రతములను ప్రవేశపెట్టి దానిపై ఆధారపడ వచ్చును. "

**6.** సి.పి.సి. ఆర్డర్ VII రూల్ 11 (డి) క్రింద దరఖాస్తులలోని పిటిషనర్ వాదించిన వాస్తవములు సంగతమైన వాస్తవములుగా ఈ కోర్టు భావించుచున్నది మరియు పిటిషనరు యొక్క దరఖాస్తును

తిరస్కరించుటకు ముందు ప్రాధమికంగా వాస్తవములను, విచారణ కోర్టు పరిగణించ వల్సియుండెను. పిటిషనరు యొక్క దరఖాస్తును పరిష్కరించిన *విధానము సరియైనది* కాదు.ఈ పరిస్థితులలో ఒ.ఎస్.నెంబరు. 699/2000 నందలి ఐ.ఎ.నెంబరు.1320/2010లో తేది.28-10-2014న విచారణ కోర్టు జారీ చేసిన సవాలు చేయబడిన ఉత్తర్వు రద్దు చేయబడినది మరియు ఈ ఉత్తర్వు అందిన మూడు మాసముల లోపున, కక్షిదారుల వాదనలను ఆలకించి, సమంజసమైన న్యాయము ప్రకారం, ఉత్తర్వులు జారీ చేయవలెనను ఆదేశముతో విచారణ కోర్టుకు త్రిప్పి వెనుకకు పంపబడినది.

**7.** ఆ ప్రకారంగాసివిల్ రివిజన్ పిటిషన్అనుకూలంగాపరిష్కరించబడినదిఏమైనా, ఇతర పిటిషన్లు

పెండింగులో ఉన్నట్లైతే అవి ముగించబడతాయిఖర్చులకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వు లేదు.

న్యాయమూర్తి ఎ.రామలింగేశ్వరరావు

తేదీ:

02.11.2015

-